క్లుప్తంగా

స్వచ్ఛత హీ సేవలో భాగస్వాములు కావాలి

జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు

సత్తెనపల్లి: స్వచ్ఛతా హీ సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు పిలుపునిచ్చారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో శనివారం పారిశుద్ధ్య కార్మికులకు సబ్బులు, కొబ్బరి నూనె, చెప్పులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రతి ఇంటి నుంచి తడి చెత్త, పొడి చెత్త, హానికరమైన చెత్తలను సేకరించాలని సూచించారు. ప్రజలు రోడ్లపై చెత్తను విచ్చలవిడిగా పడేయకుండా ప్రజాప్రతినిధులు అవగాహన కల్పించాలన్నారు. పరిసరాల్లో ఉండే డస్ట్ బిన్‌లో అయినా పడేయాలి తప్ప విచ్చలవిడిగా చెత్తను పడేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు చేయాలన్నారు. పట్టణాన్ని నిత్యం పరిశుభ్రంగా తీర్చిదిద్దుతున్న పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి అని కొనియాడారు. ఈ సందర్భంగా 136 మంది ఔట్‌సోర్సింగ్ పారిశుద్ధ్య కార్మికులు, 20 మంది శాశ్వత పారిశుద్ధ కార్మికులు వెరశి 156 మందికి సబ్బులు, కొబ్బరినూనె, చెప్పులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ చల్లంచర్ల లక్ష్మీతులసి, డాక్టర్ గీతాహసంతి, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ నాయకుడు పక్కాల సూరిబాబు, ఏఎంసీ చైర్మన్ పెండెం బాబూరావు, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు చల్లంచర్ల సాంబశివరావు, మున్సిపల్ వైస్ చైర్మన్‌లు షేక్ నాగుర్‌మీరాన్, రమావత్ కోటేశ్వరరావు నాయక్, మున్సిపల్ కమిషనర్ కొలిమి షమ్మి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఎం.విజయ సారథి, కౌన్సిలర్లు అచ్యుత శివప్రసాద్, వరికల్లు కోటేశ్వరరావు, సలీమ్, ఏరియా వైద్యశాల అభివృద్ధి కమిటీ డైరెక్టర్ కొత్తా రామకృష్ణ పాల్గొన్నారు.

నేడు సత్తెనపల్లిలో ‘వై ఏపీ నీడ్స్ జగన్’

సత్తెనపల్లి: వైఎస్సార్ సీపీ నియోజకవర్గ కార్యాలయంలో రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 9 గంటలకు ‘వై ఏపీ నీడ్స్ జగన్’ (ఏపీకి జగన్ ఎందుకు కావాలి) అనే అంశంపై సమావేశం నిర్వహించనున్నట్లు మంత్రి అంబటి రాంబాబు కార్యాలయ వర్గాలు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి నియోజకవర్గంలోని మండల పార్టీ అధ్యక్షులు, సచివాలయాల కన్వీనర్లు, జేసీఎస్ మండల ఇన్‌చార్జిలు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, కౌన్సిలర్లు, పురపాలక, వ్యవసాయ మార్కెట్ కమిటీ, సహకార సంఘాల చైర్మన్లు, వైస్ చైర్మన్లు, ముఖ్య నాయకులు తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు.

రైల్వే అండర్ పాస్ నిర్మాణాన్ని నిలుపుదల చేయాలి

సత్తెనపల్లి: మండలంలోని కంకణాలపల్లి రైల్వే అండర్ గ్రౌండ్ బ్రిడ్జి నిర్మాణాన్ని వెంటనే నిలుపుదల చేయాలని గ్రామ సర్పంచ్ చెరుకూరి వణుకు, గ్రామస్తులు డిమాండ్ చేశారు. రైల్వే అండర్ గ్రౌండ్ బ్రిడ్జి నిర్మాణ పనులు నిమిత్తం శనివారం రైల్వే అధికారులు రావడంతో గ్రామస్తులు అందరూ కలసి అడ్డుకున్నారు. సత్తెనపల్లి ఆర్డీఓ బీఎల్ఎన్ రాజకుమారి, తహసీల్దార్ ఎస్.సురేష్‌లకు దాని వల్ల కలిగే నష్టాలను గ్రామస్తులు వివరించి వినతి పత్రం అందించారు. దీని నిర్మాణం వల్ల గ్రామానికి తీవ్ర నష్టం జరుగుతుందని పేర్కొన్నారు.


పోషకాహార మాసోత్సవ ర్యాలీ

అనంతవరం(క్రోసూరు): మండలంలోని అనంతవరం గ్రామంలో జాతీయ పోషకాహార మాసం ముగింపు సందర్భంగా ఐసీడీఎస్, వైద్య ఆరోగ్యశాఖ సంయుక్తంగా పోషక మాసోత్సవ ర్యాలీ శనివారం నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ రత్న కుమారి, ఆరోగ్యవిస్తరణాధికారి శిఖా శ్యాంసన్, పి.లక్ష్మి, జయలక్ష్మి పాల్గొన్నారు.

రేపు ఉపాధి హామీ పథకంపై గ్రామసభలు

నకరికల్లు: ఉపాధి హామీ పథకంపై గ్రామసభ సోమవారం నిర్వహించనున్నట్లు ఏపీఓ రామకృష్ణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని 17 గ్రామ పంచాయతీల్లో నిర్వహించే గ్రామసభలకు ఇంజినీరింగ్ అసిస్టెంట్‌లు, గ్రామ సర్వేయర్, గ్రామ అగ్రికల్చర్, హార్టికల్చర్, సెరీకల్చర్, గ్రామ సంస్థ, ఫీల్డ్ అసిస్టెంట్‌లు, మేట్‌లు, గ్రామ వలంటీర్లు హాజరుకావాలని సూచించారు.

టీఎస్ నగర్‌లో 12 అడుగుల కొండచిలువ



రాజుపాలెం: మండలంలోని కొండమోడు సమీపంలోని టీఎస్ నగర్‌లో శనివారం 12 అడుగుల కొండచిలువ రావడంతో స్థానికులు ఆందోళనకు గురయ్యారు. విషయం తెలుసుకున్న ఫారెస్టు డీఆర్వో పి.నీలిమాదేవి సిబ్బందిని అప్రమత్తం చేశారు. ఘటనా స్థలానికి బీట్ అధికారులైన ఎస్.గోవిందరాజు, కె.మరియదాసు, ఎస్‌కే బాషా వచ్చారు. వారు వెంటనే ఆ కొండచిలువను గోతంలో పట్టుకుని జానపాడు అడవి ప్రాంతంలో వదిలిపెట్టారు.

ప్రజల ఆరోగ్య రక్షణకు చర్యలు



పెదనెమలిపురిలో వైద్య శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడుతున్న మంత్రి అంబటి



పెద్దమక్కెనలో మందులు పంపిణీ చేస్తున్న డెప్యూటీ డీఎంహెచ్ఓ చంద్రశేఖర్

- రాష్ట్ర మంత్రి అంబటి రాంబాబు
- పెదనెమలిపురిలో మెగా వైద్య శిబిరం

రాజుపాలెం: ప్రజల ఆరోగ్య రక్షణకు రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష పథకం అమలు చేస్తోందని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు పేర్కొన్నారు. మండలంలోని పెదనెమలిపురి గ్రామ సచివాలయం-1 పరిధిలోని జిల్లా పరిషత్ పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష మెగా వైద్య శిబిరం శనివారం నిర్వహించారు.శిబిరాన్ని రాష్ట్ర మంత్రి అంబటి ప్రారంభించి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య స్థితిగతులను జల్లెడపట్టి వారి ఇష్టం మేరకు పరీక్షలు నిర్వహించి వైద్యం చేయించడం ప్రజలకు అందుబాటులోకి మెరుగైన వైద్య సేవలను అందించడమే జగనన్న ఆరోగ్య సురక్ష పథకం లక్ష్యమన్నారు. కార్యక్రమంలో సర్పంచి కొర్రకూటి వెంకాయమ్మశ్రీనివాసరావు, మండల కన్వీనర్ వేపూరి శ్రీనివాసరావు, వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు బాసు లింగారెడ్డి, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ మర్రి సుబ్బారెడ్డి, ఎంపీడీఓ టి.శ్రీనివాసరావు పాల్గొన్నారు. శిబిరంలో 492 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. 1062 మందికి బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. డాక్టర్ సుష్మ, డాక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ కృష్ణకుమార్, రవితేజనాయక్, అనూష పాల్గొని పరీక్షలు నిర్వహించారు.

జగనన్న ఆరోగ్య సురక్ష’ పేదల పాలిట వరం

అమరావతి: రాష్ట్రంలోని నిరుపేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యసేవలు అందించాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రవేశ పెట్టిన ‘జగనన్న ఆరోగ్య సురక్ష’ కార్యక్రమం పేదల పాలిట వరమని రాష్ట్ర ఎంపీపీల సంఘం



అమరావతిలో నిర్వహించిన ఆరోగ్య శిబిరంలో మాట్లాడుతున్న ఎంపీపీ హనుమంతరావు

కన్వీనర్, ఎంపీపీ మేకల హనుమంతరావు అన్నారు. శనివారం స్థానిక శ్రీ రామకృష్ణ హిందూ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాన్ని ప్రారంభించారు. అత్తలూరు పీహెచ్‌సీ వైద్యాధికారి శివరత్నకుమార్ మాట్లాడుతూ ఉదయం 9గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు 360 మంది రోగులను పరీక్షించి రోగుల కు మందులు పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఉమాదేవి, గ్రామ సర్పంచి పి.రాజేశ్వరి, మండల స్పెషల్ ఆఫీసర్ సూర్యప్రకాశ్‌రెడ్డి, వైద్యాధికారులు చందులాల్, రవిబాబు, మౌనిక, స్పెషలిస్ట్ డాక్టర్లు కల్యాణి, హరి బాబు, ఈఓపీఆర్డీ కె.గంగాధర్, ఎంఈఓలు మేడ శ్రీనివాసరావు, శివ బాబు, గ్రామపంచాయతీ కార్యదర్శి నాగరాజు పాల్గొన్నారు.

సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యం

సత్తెనపల్లి: ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యం అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిందని పల్నాడు జిల్లా డెప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ చంద్రశేఖర్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం సత్తెనపల్లి మండలం పెద్దమక్కెన గ్రామంలో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం శిబిరంలో 321 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి 12 మందిని మెరుగైన వైద్యం కోసం రిఫర్ చేశారు. వైద్య శిబిరంలో డాక్టర్ యు.శ్రీ లక్ష్మీకవిత, డాక్టర్ ఎస్‌వీఎన్ సాయి తేజ రెడ్డి, స్పెషలిస్టులు డాక్టర్ ఉదయ భాస్కర్, డాక్టర్ రవిశంకర్ రెడ్డి, డాక్టర్ రఘువీర్ వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ ఆధ్వర్యంలో న్యూట్రిషన్ స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ సలహా సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు కళ్ళ విజయ భాస్కర్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి ఏ సుధాకర్, ఎంపీడీఓ జీవీ సత్యనారాయణ, తహసీల్దార్ ఎస్.సురేష్, స్థానిక నాయకులు వద్దుల వేమారెడ్డి, వద్దుల రామకృష్ణారెడ్డి, సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, అంగన్వాడి సూపర్వైజర్ అరుణ ఉన్నారు.

ప్రతీఒక్కరికీ వైద్య సేవలు అందించడమే లక్ష్యం

బెల్లంకొండ: గ్రామాలలో ప్రతి ఒక్కరికీ వైద్య సేవలు అందించి వారిని ఆరోగ్యవంతులుగా ఉంచడమే ప్రభుత్వం ధ్యేయమని ఎంపీడీఓ బి.వెంకటరెడ్డి తెలిపారు. శనివారం మండలంలోని వెంకటాయపాలెం గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో ‘జగనన్న ఆరోగ్య సురక్ష’ కార్యక్రమంలో భాగంగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శిబిరంలో 286 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేసినట్లు స్థానిక పీహెచ్‌సీ వైద్యులు కోటేశ్వరరావు పేర్కొన్నారు. శిబిరంలో వైద్యులు అముసుధూర్, ఆర్థోపెడిక్ వైద్యులు రాజమోహన్‌రెడ్డి, గైనకాలజిస్ట్ సందీపిని, జనరల్ ఫిజీషియన్ సాయికృష్ణ, గ్రామ సర్పంచి దేసు మల్లీశ్వరి, సొసైటీ ప్రెసిడెంట్ భద్రయ్య, సూపర్‌వైజర్లు బాషా పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికే గడప గడపకు..

- మంత్రి అంబటి రాంబాబు
- కొత్తబోధనంలో గడప గడపకు మన ప్రభుత్వం

రాజుపాలెం: ప్రజా సమస్యల పరిష్కారానికే గడప గడపకు మన ప్రభుత్వం నిర్వహిస్తున్నట్లు జల వనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు పేర్కొన్నారు. మండలంలోని కొత్తబోధనం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఆయనతో పాటు, మాజీ ఎమ్మెల్యే యర్రం వెంకటేశ్వరరెడ్డి, గుంటూరు మార్కెట్ యార్డు చైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ పాల్గొన్నారు. 195 గృహాలను సందర్శించి లబ్ధిదారులకు సంక్షేమ కరపత్రాలను అందించారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి అంబటి మాట్లాడుతూ కొత్త బోధనంలో మంచినీటి సమస్యను త్వరలో పరిష్కరిస్తామని, జల జీవన్ మిషన్ ద్వారా నిధులు మంజూరు అయ్యాయని తెలిపారు. నాలుగేళ్లలో ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అందించిందని, అదే స్థాయిలో అభివృద్ధి కూడా చేసిందని చెప్పారు. స్థానిక సమస్యలను తెలు



కొత్తబోధనంలో మహిళకు సంక్షేమ పథకాలను వివరిస్తున్న రాష్ట్ర మంత్రి అంబటి

సుకుని అక్కడికక్కడే పరిష్కారం చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు బాసు లింగారెడ్డి, సర్పంచి పాశం మహాలక్ష్మమ్మ, ఎంపీపీ తేలుకుట్ల రాజేశ్వరి చంద్రమౌళి, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ మర్రి సుబ్బారెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ పులిబండ్ల అశోక్, జీడీసీఎంసీ డైరెక్టర్ పాలవాయి ఆదినారాయణ, వైఎస్సార్ సీపీ నాయకులు పాశం నరసింహారెడ్డి, ఒట్టే శివారెడ్డి, ఎస్‌కే జానీ, తహసీల్దార్ అష్రఫ్ ఉన్నీసాబేగం, ఏపీఎం సునీత పాల్గొన్నారు.

స్వచ్ఛభారత్‌లో భాగస్వాములు కావాలి

సీనియర్ సివిల్ జడ్జి నాగ వెంకటలక్ష్మి

సత్తెనపల్లి: స్వచ్ఛ భారత్ లక్ష్యం నెరవేరే దానిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సత్తెనపల్లి సీనియర్ సివిల్ జడ్జి డి.నాగ వెంకటలక్ష్మి కోరారు. పట్టణంలోని ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి, ఒకటో అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రాంగణం, కోర్టు హాల్లో, పరిసరాల్లో పరిశుభ్రంగా ఉండే విధంగా శనివారం చర్యలు తీసుకున్నారు. ఆమె మాట్లాడుతూ మన దేశంలో జనాభా ఎక్కువ కాబట్టి ప్రజలకు అవగాహన ద్వారానే స్వచ్ఛ భారత్ సాధ్యమన్నారు. అన్ని భవనాలు క్షుణ్ణంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. కొన్ని దగ్గరే ఉండి పనులు పర్యవేక్షించారు. పరిసరాల పరిశుభ్రత పై పలు సూచనలు చేశారు.



మాట్లాడుతున్న న్యాయమూర్తి నాగ వెంకటలక్ష్మి

దీనికి సంబంధించిన గోడ ప్రతులను అందరికీ అర్థమయ్యేలా అంటించాలని సూచించారు. కార్యక్రమంలో సత్తెనపల్లి ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి కడియాల ప్రశాంతి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మారూరి లింగారెడ్డి, న్యాయవాద గుమాస్తాల సంఘం అధ్యక్షుడు మర్రి నరసింహారావు పాల్గొన్నారు.

వర్షాధార పంటలనే సాగు చేసుకోవాలి

జల వనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు

సత్తెనపల్లి: వర్షాధార పంటలనే రైతాంగం సాగు చేసుకోవాలని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో శనివారం మున్సిపల్ కౌన్సిల్ సాధారణ, అత్యవసర సమావేశం చైర్‌పర్సన్ చల్లంచర్ల లక్ష్మీతులసీ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన ఎక్స్‌అఫిషియో హోదాలో హాజరై మాట్లాడారు. మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ ఈ ఏడాది వర్షాలు చాలా తక్కువగా ఉండటం వల్లన సాగునీటికి నీరు ఇచ్చే పరిస్థితి ఇంత వరకు లేదని, ఇక ముందు కూడా వస్తుందని అనుకోవటం లేదన్నారు. అందువల్లనే వర్షాధార పంటలే సాగు చేసుకోవాలని రైతాంగాన్ని కోరటం జరిగిందని వివరించారు. ఈ సంవత్సరం ఆశించిన స్థాయిలో వర్షాలు రాకపోవడం, నాగార్జున సాగర్ కుడి కాలువ పరిధిలోని పంట భూములకు నీరు ఇవ్వలేని పరిస్థితి ఏర్పడిందని చెప్పారు. అయితే కృష్ణా డెల్టాకు సంబంధించి పులిచింతల్లో సమృద్ధిగా నీరు ఉందని, 45 టీఎంసీలకు గాను 35 టీఎంసీలు ఉందని, కృష్ణా డెల్టాకు మాత్రం నీరు ఇచ్చే అవకాశం ఉందన్నారు.

పొదుపుగా నీరు..

మన మున్సిపాల్టీ లాగానే అన్ని మున్సిపాల్టీల్లో కూడా సమ్మర్ స్టోరేజి ట్యాంకులు అడుగంటాయని, అందువలన రోజు విడిచి రోజు నీటిని సరఫరా చేయడం జరుగుతుందని మంత్రి చెప్పారు. దానిని దృష్టిలో పెట్టుకొని అక్టోబర్ 5న కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు సమావేశం హైదరాబాద్‌లో జరుగుతుందన్నారు. మనం 5 టీఎంసీలు కుడి కాలువకు ఇవ్వాలనే నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవడం జరిగిందని చెప్పారు. 5న జరిగే సమావేశం తర్వాత ఆరు లేక 7న సుమారుగా మొదటి వారం లేక రెండో వారం గాని బోర్డుతో మాట్లాడిన తరువాత అనుమతి వస్తుందని



మాట్లాడుతున్న మంత్రి అంబటి రాంబాబు, పక్కన చైర్‌పర్సన్ చల్లంచర్ల లక్ష్మీతులసీ

చెప్పారు. కృష్ణా రివర్‌కు సంబంధించి మనకి, తెలంగాణకు ఇద్దరికి హక్కు ఉందని పేర్కొన్నారు. దీనికి కమిటీ ఉందని, ఆ కమిటీ నిర్ణయం తీసుకోవాల్సి ఉందని, ఆ కమిటీ 5న సమావేశం అయ్యాక ఏ క్షణమైన 5 టీఎంసీల నీటిని నాగార్జున సాగర్ కుడి కాలువకు తాగునీటి కోసం విడుదల చేయడానికి సిద్ధమౌతుందన్నారు. అప్పుడు సమ్మర్ స్టోరేజి ట్యాంక్ ఎక్కువ మోటార్లతో నింపుకుంటే ట్యాంకర్ల అవసరం భవిష్యత్‌లో ఉండదన్నారు. ఇంకా సమ్మర్‌లో రెండు సార్లు రెండు ఐదులు పది టీఎంసీలు ఇవ్వడానికి ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. తాగునీటి కోసం మాత్రం 5వ తేదీ తర్వాత ఐదు టీఎంసీలు నీటిని నాగార్జున సాగర్ కుడి కాలువకు ఇవ్వడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. 6వ వార్డు కౌన్సిలర్ సదనం సత్యవాణి మాట్లాడుతూ సిలిండర్ రూ.944.50 అయితే రూ.980 వసూలు చేస్తున్నారని, దీని పై చర్యలు తీసుకోవాలన్నారు. 31,7 వార్డుల కౌన్సిలర్లు తురకా మేరిగ్రేస్, రంగిశెట్టి సుమన్‌కుమార్ ప్రస్తావించిన సందేహాలను కమిషనర్ కొలిమి షమ్మి నివృత్తి చేశారు. అజెండాల్లోని అన్ని అంశాలను ఆమోదిస్తున్నట్లు 24వ వార్డు కౌన్సిలర్ అచ్యుత శివప్రసాద్ ప్రకటించంగా సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్‌లు షేక్ నాగుర్ మీరాన్, రమావత్ కోటేశ్వరరావు నాయక్ పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో నిరంతర ఆదాయం

జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ అమలకుమారి

నార్నెపాడు(ముప్పాళ్ళ): ప్రకృతి వ్యవసాయం, నిరంతర ఆదాయాన్నిచ్చే మోడల్ అని ప్రకృతి వ్యవసాయం జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ కె.అమల కుమారి తెలిపారు. మండలంలోని నార్నెపాడు గ్రామంలో ప్రకృతి వ్యవసాయ మహిళా రైతు కాకుమాను పూజ వ్యవసాయ పొలంలో ఏటీఎం విధానంలో సాగుపై అవగాహన కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం పద్ధతిలో ఏటీఎం మోడల్ ద్వారా పండించిన ఆహారం తినడం వలన ప్రజలు రోగాల బారిన పడకుండా పర్యావరణం దెబ్బతినకుండా భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన ప్రకృతిని అందించవచ్చన్నారు. ఈ విధానంలో కావలసిన విత్తనాలు ముందుగా బీజామృతంతో విత్తన శుద్ధి చేసి బెడ్స్ మీద 4 అంగుళాల దూరంలో గీతలు గీస్తూ, మొదటి వరుసలో ముల్లంగి, రెండో వరుసలో బీట్‌రూట్, మూడో వరుసలో క్యారెట్, నాలుగో వరుసలో ఆకుకూరలు వేస్తూ ప్రతి వరు



నార్నెపాడులో ప్రకృతి వ్యవసాయ విధానంపై అవగాహన కల్పిస్తున్న అమలకుమారి

సలో ఘనజీవామృతం వేసినట్లు వివరించారు. ప్రతి నెల ఒక పంట తర్వాత పంట రైతుకు చేతికి అంది డబ్బులు రావటం జరుగుతుందని పేర్కొన్నారు. తక్కువ ఖర్చుతో రైతులు అధిక లాభాలు సాధించవచ్చని చెప్పారు. ఈ మోడల్ ద్వారా ప్రయోగాత్మకంగా విత్తనాలు విత్తి రైతులకు వివరించారు. అనంతరం గ్రామంలోని చెన్నుపాటి వెంగళమ్మ ఇంటి వద్ద ప్రకృతి పద్ధతిలో సాగు చేస్తున్న న్యూట్రీ గార్డెన్‌లో మొత్తం 15 రకాల ఆకు కూరలు నాటారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఏ నంద కుమార్, యూనిట్ ఇన్‌చార్జి మధు, రాజు, అమూల్య పాల్గొన్నారు.

క్రోసూరు మండలంలో ఆరోగ్య శిబిరాలు ఇలా..

క్రోసూరు: జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాలను అక్టోబర్ మూడో తేదీ నుంచి నిర్వహించనున్నట్లు పీహెచ్‌సీ వైద్యులు రమాదేవీ తెలిపారు. శనివారం క్రోసూరు పీహెచ్‌సీలో జరిగిన సమీక్ష సమావేశంలో ఏఎన్ఎంలు, ఎల్‌పీహెచ్‌లు, తదితర ఆరోగ్య సిబ్బందితో మాట్లాడారు. మూడో తేదీ అనంతవరం, నాలుగో తేదీ గుడిపాడు, ఐదో తేదీ క్రోసూరు-2, ఆరో తేదీ పీసపాడు, ఏడో తేదీ క్రోసూరు-3, తొమ్మిదో తేదీ 88 త్యాళ్లూరు, 10న బయ్యవరం, 11న ఊటుకూరు, 12న అందుకూరు, 13న ఆవులవారిపాలెం, 16న హసనాబాద్, 17న నాగవరం, 18న దొడ్లేరు-2, 27వ తేదీన దొడ్లేరు-1లో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో వైద్యులు బాలఅంకమ్మబాయి, మహమ్మద్‌షాద్, సిరిచందన, శిఖా శ్యాంసన్ పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ బలోపేతానికి పని చేయాలి



భవిరిశెట్టి హనుమంతరావును సత్కరిస్తున్న నాయకులు, కార్యకర్తలు, అభిమానులు



మౌలాలిని సత్కరిస్తున్న మంత్రి అంబటి రాంబాబు నాయకులు


మంత్రి అంబటి రాంబాబు

సత్తెనపల్లి: వైఎస్సార్ సీపీ బలోపేతమే లక్ష్యంగా పనిచేయాలని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడిగా నియమితులైన షేక్ మౌలాలికి పార్టీ వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షుడు అచ్యుత శివప్రసాద్ ఆధ్వర్యంలో పట్టణంలోని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ కార్యాలయంలో శనివారం సన్మానించారు. మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలుపొందేందుకు పార్టీలోని నాయకులను, కార్యకర్తలను, పార్టీ శ్రేణులను కలుపుకొని ముందుకు పోవాలన్నారు. కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ నాయకుడు పక్కాల సూరిబాబు, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు చల్లంచర్ల సాంబశివరావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పెండెం బాబూరావు, మున్సిపల్ వైస్ చైర్మన్లు షేక్ నాగూర్ మీరాన్, రమావత్ కోటేశ్వరరావు నాయక్, తదితరులు మాట్లాడారు. ముందుగా మౌలాలిని గజమాల, దుశ్శాలువాలు, కిరీటంతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు లాల్ బాషా, చిలుకా జైపాల్, లోక మాధవ, ఆకుల హనుమంతరావు, చుక్కా మోషే, మార్కెట్ బాబు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు భవిరిశెట్టిగా..

అమరావతి: వైఎస్సార్ సీపీ మండలం అధ్యక్షుడిగా మండల పరిధిలోని మల్లాది గ్రామానికి చెందిన భవిరిశెట్టి హనుమంతరావు నియమితులయ్యారు. ఈసందర్భంగా హనుమంతరావును క్రోసూరు మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ వెంపా జ్వాలా లక్ష్మీ నరసింహారావు, జడ్పీ కో ఆప్షన్ మెంబర్ షేక్ హష్మీ, పార్టీ జిల్లా కార్యదర్శి అలా లక్ష్మీనారాయణ, నరసరావుపేట పార్లమెంటు అధికార ప్రతినిధి నందూరు కరుణకుమార్, మునగోడు సర్పంచి బంకా విష్ణు, వైఎస్సార్ సీపీ నాయకులు వాసు, శ్యామ్ శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు.

వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్‌గా శ్రీనివాసరావు..



నక్కా శ్రీనివాసరావు

ముప్పాళ్ళ: వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్‌గా మండలంలోని పలుదేవర్లపాడు గ్రామానికి చెందిన నక్కా శ్రీనివాసరావు నియమితులయ్యారు. వైఎస్సార్ సీపీ కేంద్ర కార్యాలయం శుక్రవారం విడుదల చేసిన నియామకాల్లో మండల కన్వీనర్‌గా బీసీ విభాగానికి చెందిన శ్రీనివాసరావుని నియమిస్తూ జాబితా విడుదల చేశారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి అంబటి రాంబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. మండల నూతన కన్వీనర్ శ్రీనివాసరావును ఎంపీపీ మారూరి పద్మ, మండల సచివాలయ జేసీఎస్ కన్వీనర్ రెండెద్దుల వెంకటేశ్వరరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు ఎంజీఎం రామలింగారెడ్డి, పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు అభినందించారు.

వైభవంగా గణేశుని నిమజ్జన మహోత్సవం



వినాయకుడికి ప్రత్యేక పూజలు

పెదకూరపాడు: మండలంలోని 75 త్యాళ్లూరు గ్రామంలో గణేశుని నిమజ్జన మహోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. పడమట బజారులో ఏర్పాటు చేసిన గణేశుని విగ్రహం ఊరేగింపులో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, మాజీ సర్పంచి కిర్రా శ్రీనివాసరెడ్డి దంపతుల ఆధ్వర్యంలో పూజా కార్యక్రమం, అన్నదానం నిర్వహించారు. సాయంత్రం స్వామివారికి ప్రత్యేక పూజలాంకరణ, డప్పుల వాయిద్యాలు, కోలాట ప్రదర్శనతో శోభయాత్ర కన్నుల పండువగా నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి జి.అంజిరెడ్డి, సొసైటీ చైర్మన్ కల్లి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.


విద్యార్థినులు అవగాహనతో రాణించాలి



మాట్లాడుతున్న ఎంఈఓ శ్రీనివాసరావు

సత్తెనపల్లి: విద్యార్థినులు అవగాహనతో అన్ని రంగాల్లో రాణించాలని మండల విద్యాశాఖ అధికారి ఎ.శ్రీనివాసరావు తెలిపారు. విజ్ఞాన్ యూనివర్సిటీ సౌజన్యంతో నరసరావుపేట పార్లమెంట్ సభ్యుడు లావు శ్రీకృష్ణదేవరాయలు ప్రోత్సాహంతో విజ్ఞాన్ యూనివర్సిటీ డీన్, విజ్ఞాన సంస్థల్లోని విద్యా వలంటీర్లు పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలను శనివారం సందర్శించి విద్యార్థినిలకు బాల్యవివాహాలు, లింగ వివక్షత, క్యాన్సర్, విద్య యొక్క ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. ఎంఈఓ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి విద్యార్థిని చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి -2 రాఘవేంద్రరావు, ప్రధానోపాధ్యాయురాలు మాధవీలత పాల్గొన్నారు.

పంటపొలాల్లో కేఎల్ శాట్-1 పరికరం లభ్యం



క్రోసూరు: వాతావరణంలో వస్తున్న మార్పులు తెలుసుకునేందుకు కేఎస్ యూనివర్సిటీ ఈనెల 27న బెలూన్ సాటిలైట్ ప్రయోగించగా దానికిలోని ఒక పరికరం మండలంలోని ఊటుకూరు గ్రామ పొలాల్లో పడింది. దానిని వెతుకులాడుతున్న క్రమంలో యూనివర్సిటీ అధికారులకు ఊటుకూరులో ఉన్నట్లు సమాచారం అందటంతో వారు చేరుకుని శనివారం తీసుకెళ్లారు. అధ్యాపకులు, విద్యార్థులు రైతులకు ఉపకరించేలా వాతావరణ మార్పులు తెలుసుకునేందుకు మరో తొమ్మిది దేశాల సాంకేతిక పరికరాలతో రూ.2.75లక్షల వ్యయంతో భూమి నుంచి 35 కిలోమీటర్ల ఎత్తుకు ప్రయోగించినట్లు సమాచారం. దాని పరికరం ఊటుకూరు రైతు జెర్రిపోతు మరియదాసు పొలంలో పడగా అతను యూనివర్సిటీ వారికి అందజేశాడు.

కష్టపడి పనిచేస్తే గుర్తింపు

అచ్చంపేట: విధి నిర్వహణలో బాధ్యతగా మెలిగే సేవా దృక్పథంతో పనిచేసేవారికి గుర్తింపు ఉంటుందని వైస్ ఎంపీపీ గంగసాని నరశింహారెడ్డి అన్నారు. కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తూ పరిపాలనాధికారిగా పదోన్నతిపై క్రోసూరు మండలానికి బదిలీ అయిన అంబటి రమేష్‌బాబు దంపతులను మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఘనంగా సత్కరించారు. ఎంపీడీఓ పి.శివసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ విధి నిర్వహణలో బాధ్యతతో మెలగడంవల్లనే రమేష్‌బాబుకు పదోన్నతి లభించిందన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ చిల్కా చంద్రయ్య, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ సీహెచ్ఎస్సార్కే సాయిరెడ్డి, వ్యవసాయ యూనివర్సిటీ మాజీ డైరెక్టర్ నెల్లూరి చంద్రబాబు, అచ్చంపేట సర్పంచి కంబాల వీరబాబు, వైఎస్సార్ సీపీ అచ్చంపేట కన్వీనర్ షేక్ సమరం, పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ సందెపోగు సంసోను, కార్యాలయ సూపరింటెండెంట్ స్వరూప పాల్గొన్నారు.

అదృశ్యంపై ఫిర్యాదు

క్రోసూరు: క్రోసూరుకు చెందిన విస్సంసెట్టి మహేష్‌బాబు రెండు రోజులుగా కనబడటం లేదని అతడి కుమారుడు నాగసాయి రాజశేఖర్ శనివారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడని, వయస్సు 51, సామనఛాయ రంగు కలిగి ఎర్రరంగు టీషర్టు, బ్లూషార్ట్ ధరించి ఉన్నట్లు తెలిపారు. ఆచూకీ తెలిసిన వారు 9502072750, 9014040791కు తెలియచేయాలని కోరారు.